సూర్య
www.suryaa.com
కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా
కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా
మంగళవారం,22 అక్టోబర్ 2024 1

# ఉచిత ఇసుక రవాణాలో అవకతవకలకు పాల్పడితే కఠినచర్యలు

**- జెసి చిన్నరాముడు**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుక రవాణా నేపథ్యంలో ఎటువంటి అవకతవకలు జరిగినట్లు గుర్తించినా, గుర్తింపు ఇవ్వని రీచ్ లలో త్రవ్వకాలు జరిపినా అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 16 రీచ్ లలో ఇసుక త్రవ్వకాల కోసం అనుమతులు మంజూరు చేశామని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ రిచ్ పాయింట్స్ వద్ద యంత్ర పరికరాలు ఉపయోగించరాదని స్పష్టంగా ప్రకటనలో పేర్కొనడం జరిగింది. బోట్స్ మ్యాన్ సొసైటి సభ్యులకు చెల్లించాల్సిన రుసుము చెల్లించడం జరిగిందని జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు తెలిపారు.త్రవ్వకాలు చార్జీలు , ఆసీలు వసూళ్లు, ర్యాంపు చార్జీలు అంటూ నగదు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో అటువంటి ఘటనలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించడం జరగదని తెలియ చేశారు. ఇప్పటికే 44 బోట్స్ మ్యాన్ సొసైటి లకి అనుమతి ఇవ్వడం జరిగిందనీ, మరో 75 కు అనుమతులు జారీ చేసి, నిబంధన ప్రకారం ఇరిగేషన్ అధికారులు ఆధ్వర్యంలో బోట్స్ మ్యాన్ లకి కేటాయింపు జరిపే ప్రక్రియ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉచిత ఇసుక పాలసీ అమలు విధానంలో ట్రాక్టర్ల కు అనుమతులు ఇస్తున్నామని, అయితే జిల్లా యంత్రాగం గుర్తింపు ఇచ్చిన ప్రాంతాలలో మాత్రమే అనుమతులు పరిమితులు లోబడి ఉంటుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించాలన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసే విధానంలో ఇల్లు నిర్మాణం, మరమ్మత్తులు పనులు కోరకు మాత్రమే తీసుకొని వెళ్ళాలి తప్ప నిలవకోసం పట్టుకుని వెళ్లడం డంప్పింగ్ కోసం తీసుకొని వెళ్లరాదని జెసి చిన్న రాముడు పేర్కొన్నారు.

## 'పిఎంబిజెకేఎస్' ఔట్‌లెట్ జనరిక్ మందుల షాపులను

# ప్రజలకు చేరువచేయాలి

- డాక్టర్లు జెనరిక్ పేరుతో ప్రిస్క్రిప్షన్ రాయాలన్న చట్టం అమలు చేయాలి
- బ్రాండ్ పేరుతో కార్పొరేట్ ఫార్మాసిటికల్ కంపెనీలు దోపిడీని అరికట్టాలి
- రెవల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (RCPI) రాష్ట్ర కమిటీ పిలుపు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** రెవిల్యూషనరీ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (RCPI) కాకినాడ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రంబాల.సతీష్ ప్రెస్ మీట్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి భారతీయ జన ఔషధ ప్రయోజన (PMBJKs) ద్వారా దేశంలో 12,500 ఔట్‌లెట్లను అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేసినప్పటికీ జనరిక్‌మందులు కొనుగోలు చేయడంలో ప్రజలు, వినియోగదారులు పూర్తిస్థాయిలో సఫలం కాలేకపోతున్నారు, దీనికి గల ముఖ్య కారణాలు డాక్టర్ మందులు చీటీలు బ్రాండ్ పేరుతో వ్రాయడంచేత సామాన్యప్రజలు అవే మందులు కొనడం, హాస్పటల్లోనే మందుల షాపుల్లో లభ్యమయ్యే మందులుడాక్టర్‌రాయడం చేత ప్రజలకు వినియోగదారులకు గత్యంతరంలేక అవే మందులు కొనాల్సిన దుస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. బడుగు, బలహీన సామాన్య ప్రజల కోసం దేశ ప్రధానమంత్రి ఈ మహత్తరమైన స్కీంను తేవడం జరిగింది. కావున ఈ స్కీము అమలు అయ్యేలాచూడాలని,జనరిక్ మందులు మరింత చేరువ చేయాలని ఆయన తెలియజేశారు.

ఈ సందర్భంగా పలు డిమాండ్లను పేర్కొని, ఆయా డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని కోరారు.డాక్టర్లు జెనరిక్ పేరుతో ప్రిస్క్రిప్షన్ రాయాలన్న క్లాస్(1.5)ఆఫ్ ఇండియన్ మెడికల్ కౌన్సిల్ రెగ్యులేషన్ 2002చట్టం అమలు చేయాలని,ప్రతి హాస్పటల్ నందు జనరిక్ మందులు లభ్యమయ్యే షాపుల వివరాలు ఏర్పాటు చేయాలని, దేశవ్యాప్తంగా ప్రస్తుతం12,500 షాపులు ఔట్లెట్లు ఉండగా వీటిని 40,000 షాపులకు పెంచాలని, ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం 1470 కోట్లు కేటాయించగా మరో 10వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలని, 5.40వేల నూతనఔట్‌లెట్లు షాప్‌లు ఏర్పాటు చేసి 80,000 ఉద్యోగాలు కల్పించాలని, బ్రాండ్ వద్దు జనరిక్ ముద్దు అన్న పేరుతో జనరిక్ మందులపై అవగాహన కల్పించడంకోసం సినిమాథియేటర్లు, టీవీలలో, బస్టాండ్ రైల్వే స్టేషన్లో, మరియు ప్రజలు ఉండే చోట వివిధ రూపాల్లో ప్రభుత్వం ప్రచారం చేయాలని డిమాండ్లను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు శివకోటి, ముత్తా బత్తుల నాగమణి, మీమంగ, పద్మా తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివి



**కాకినాడ, మేజర్ న్యూస్ :** విధినిర్వహణలో దేశ రక్షణ కోసం అసువులు బాసిన పోలీసుల అమరవీరుల త్యాగాలు వెలకట్టలేనివని నారా లోకేష్ యువజన ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మండపాక సుబ్బు అన్నారు. పోలీసు అమరవీరుల సంస్కరణ దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మండపాక సుబ్బు, ఫౌండేషన్ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ చెరుకూరి సాయిరాం వర్మ, కాకినాడ నగర ఫౌండేషన్ అధ్యక్షులు బత్తుల సూర్యప్రసాద్, వైస్ ప్రెసిడెంట్ రాధాకృష్ణ, మండపాక వీర వెంకట సత్యనారాయణ తదితరులు ఘన నివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి త్యాగాలు ఎప్పటికీ చిరస్మరణీయమని అన్నారు. అనంతరం నారా లోకేష్ యువజన ఫౌండేషన్ ఏర్పరిచిన అన్నా ఎన్టీఆర్ జనార్దన్ క్యారేజీలో స్వర్గీయ జ్యోతుల బాబ్జి 16వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యులతో అన్న ఎన్టీఆర్ జనార్ధన్ క్యారేజ్ 882వ రోజు పేదలకు భోజన వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో జ్యోతుల గంగారత్నం, అడపా వీరలక్ష్మి, శాఖ మంగా, పోలిశెట్టి సత్యవతి, బేబీ, అడపా సూరిబాబు, సాయి జ్యోతి ఫౌండేషన్ సభ్యులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఎస్పీకి అపోలో కృతజ్ఞతలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** అవయవాల రవాణాలో కోరిన వెంటనే గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి ప్రాణదానానికి సహకరించిన జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు అపోలో ఆసుపత్రి అధికారులు కృతజ్ఞతలు తెలియజేశారు. విక్రాంత్ పాటిల్‌ను అపోలో హాస్పిటల్స్, కాకినాడ సీఈఓ ఐ.వి.రమణ,డిజిఎం జి.వి.ఆర్. మూర్తి కాకినాడ అపోలో హాస్పిటల్స్ ప్రముఖ అబ్డోమినల్ ఆర్గాన్ ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.జి.వి.రావు, కిడ్నీ స్పెషలిస్ట్ డా.సి.హెచ్.అనిల్ కుమార్,ట్రాన్స్‌ప్లాంట్ మత్తుడాక్టర్ డా.ప్రగాఢ నాగేశ్వరరావు, యూరోలాజిస్ట్ డా.సి.హెచ్.కరుణాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి మొమెంటో అందజేశారు. మూడుసార్లు జరిగిన ఈ గ్రీన్ ఛానల్ ద్వారా అవయవాలు అమర్చిన పేషెంట్స్ అందరు బాగా కోలుకున్నారని తెలిపారు. పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయాలని ఎస్పీ అపోలో హాస్పిటల్స్ డాక్టరును యాజమాన్యాన్ని కోరగా అపోలో యాజమాన్యం సమ్మతి తెలిపింది.త్వరలో ఆరోగ్య శిబిరం నిర్వహించుటకు ఏర్పాట్లు చేస్తామని ఎస్పీ ఆఫీస్ స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి కోటేశ్వరరావు తెలిపారు.

## పంట పొలాల్లోకి దూసుకు వెళ్లిన బస్సు


**- ప్రయాణికులకు తప్పిన ప్రమాదం**



**సామర్లకోట, మేజర్ న్యూస్ :** సామర్లకోట- కాకినాడ రోడ్డు ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయం సమీపాన హైదరాబాదు నుండి కాకినాడకు వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు పంట పొలాల్లోకి వెళ్లిన ఘటన సోమవారం ఉదయం సామర్లకోటలో చోటుచేసుకుంది. సామర్లకోట మండలం వికే రాయపురం సమీపంలో ప్రైవేట్ పాఠశాలకు చెందిన బస్సు రోడ్డుకు అవరోధంగా నిలిచిపోవడంతో పెద్ద ఎత్తున ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ఈ కారణంతో హైదరాబాద్ నుండి కాకినాడ వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు ట్రాఫిక్ లో చిక్కుకుంది.దీంతో బస్సును ఫ్లై ఓవర్ బ్రిడ్జి మీదుగా కాకినాడ వెళ్లేందుకు చేసే ప్రయత్నంలో బస్సు వెనుకకు తీస్తుండగా అదుపుతప్పి పంట పొలాల్లోకి వెళ్ళిపోయింది. ఆ సమయంలో బస్సులో సుమారు పదిమంది ప్రయాణికులు ఉన్నట్లు బస్సు డ్రైవర్ పేర్కొన్నారు. బస్సు పంటపొలాలకి సగం పైగా వెళ్లి మిగతా సగం బస్సు రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో పెద్ద ఎత్తున కాకినాడ సామర్లకోట రోడ్‌లో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. ట్రాఫిక్ ఎస్సై అడపా గరగారావు సంఘటనా స్థలానికి చేరు కుని ట్రాఫిక్‌ను చక్కదిద్దారు.ప్రమాద ఘటనలో ఎవరికి ఎటువంటి ప్రమాదం చోటుచేసుకోక పోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

## అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పల్లె పండుగ

**- అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి**



**పెదపూడి, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహాత్మాగాంధీ కలలు గన్న గ్రామాలను సాకారం చేస్తూ పల్లెల్లో అభివృద్ధి, సంక్షేమం రెండింటి పై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు , ఉప ఉఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టి సారించారని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.

పెదపూడి మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం ఎమ్మెల్యే రూ.3.49 కోట్ల నిధులతో సీసీ రోడ్లకు, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు. పైన, వేండ్ర, సంపర, శహాపురం, కైకవోలు, పెదపూడి, కరకుదురు గ్రామాల్లో పల్లె పండగ వారోత్సవాలలో భాగంగా పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేశారు. అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ గడచిన ఐదేళ్లకాలంలో గ్రామాలు కనీస అవసరాలకు నోచుకోలేదన్నారు. నిధులను ప్రక్కదారి పట్టించటంతో పంచాయితీలు నిధుల కొరతతో విలవిల్లాడాయన్నారు.

కూటమి ప్రభుత్వం రాకతో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం పరుగులు తీస్తుందని తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే చంద్రబాబు అధికారంలో ఉండాలని సూచించారు. ఇకపై అభివృద్ధి పనులు చేస్తూ, పేదలకు అండగా సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సీతాపతి, ఎంపీడీఓ నరేంద్ర రెడ్డి, ఈఓపిఆర్డీ ఎం ఎస్ ఎన్ రెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు పుట్టా గంగాధర్ చౌదరి, గ్రామ సర్పంచ్లు, తదితర్లు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



**- ఎల్‌ఓసిని సద్వినియోగం చేసుకొండి**
**- సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించిన "పిల్లి" దంపతులు**

**కాకినాడ రూరల్,మేజర్‌న్యూస్ :** సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరమని కాకినాడ రూరల్ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. వలసపాకలలోని తమ నివాసం వద్ద కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్దిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సీఎం రిలీఫ్ ఫండ్ కి బడ్జెట్ పెట్టకపోయినా తమ అభ్యర్ధన మేరకు ప్రత్యేక దృష్టిసారించి నియోజక వర్గానికి చెందిన ముగ్గురుకి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వారిని చంద్రబాబు ఆదుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా కరప మండలానికి చెందిన కొప్పి శెట్టి సూర్య ప్రకాష్‌కి రూ. 3లక్షల 803లు, పాలిక వెంకటేష్‌కి రూ.20,000లు, రూరల్ మండలం రమణయ్యపేటకి చెందిన కవతవరపు మంగాతాయారుకి రూ.40,000 లు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరు అవ్వడం జరిగిందన్నారు.ఆసుపత్రిలో చికిత్స పొందేముందుగా ఎల్ ఓ సి ద్వారా సీఎం కార్యాలయం నుండి అనుమతి తెచ్చుకుంటే పూర్తి వైద్యానికి అయ్యే ఖర్చు మొత్తం ప్రభుత్వమే భరిస్తుందని దానిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని,ఆరోగ్య శ్రీ వర్తించని రోగాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సాయం అందించడం హర్షనియమని,నియోజక వర్గంలోని బాధితులను ఆదుకోవడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# అర్జీల పరిష్కారంలో నాణ్యత ఉండాలి

**- పిజిఆర్‌ఎస్‌లో 144 అర్జీలు - కలెక్టర్ పి.ప్రశాంతి**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** వచ్చేవారం నుంచి అర్జిదారులు నేరుగా సంబంధిత అధికారులను కలసి అర్జీ అందచేస్తారని, వాటిపై అధికారులు మార్జినల్ రిమార్క్ పేర్కొంటూ ప్రతిపాదించాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి స్పష్టం చేశారు. సోమవారం కలెక్టరేట్ పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, ఇతర అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, ప్రతి సోమవారం ప్రజల నుంచి వివిధ శాఖలకు చెందిన అంశాల పై, సమస్యలు పరిష్కారం కోసం అర్జిలను ఇచ్చేందుకు రావడం జరుగుతోందని అన్నారు.ఇందులో చాలా సమస్యలు గ్రామ స్థాయి లోనే పరిష్కారం లభిస్తుందన్నారు. క్షేత్ర స్థాయిలో సిబ్బంది తమకి వొస్తున్న ఫిర్యాదుల పరిష్కారం కోసం అంకిత భావంతో వ్యవహరించాలని సూచించారు. ఇందులో భాగంగా వొచ్చే వారం పిజిఆర్ఎస్ దరఖాస్తు చేసుకున్న వ్యక్తుల సమస్య తెలుసుకుని, సంబందించిన అధికారి, సిబ్బందితో మాట్లాడి, సమస్య పరిష్కార మార్గాలు, ఏ విధంగా చర్యలు తీసుకోవాలని వంటి సమగ్ర వివరాలు మార్జిన్ రిమార్క్ లో పేర్కొంటూ వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఒకే ఫిర్యాదు తిరిగి తిరిగి రావడం వంటి వాటిని రాకుండా అధిగమించడం సాధ్యం అవుతుందన్నారు. రెవెన్యూ 58, పోలీస్ 23, పంచాయతీ రాజ్ 16, వ్యవసాయ శాఖ 10, ఇతర శాఖలు 37 వచ్చాయని తెలిపారు. ఆన్లైన్ లో 134, ఆఫ్ లైన్ లో 10 అర్జీలు స్వీకరించినట్లు తెలియచేశారు. అర్జీలు స్వీకరించిన జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, డి ఆర్వో జి నరసింహులు, ఆర్డి టూరిజం వి. స్వామి నాయుడు, డిసివో ఆర్. శ్రీరాములు నాయుడు, జిల్లా మేనేజర్ (సిఎస్) టి.రాధిక, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# సీఈఓ ఆదేశాలు సహకార వ్యవస్థను నిర్వీర్యం చేస్తుంది

**- ఉద్యోగుల ధర్నాలో సిఐటియు విమర్శ**
**- 2019 నాటి వేతన ఒప్పందం అమలుచేయకుండా,ఉద్యోగుల తొలగింపు అన్యాయం**
**- లక్ష కరపత్రాలతో రైతులవద్దకు ఉద్యమం**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** 2019 సంవత్సరంలో సహకార సంఘాల ఉద్యోగులతో చేసుకున్న వేతన ఒప్పందం మేరకు విడుదల అయిన జీవో 36 ప్రకారం నేటికి ఆరేళ్ళ గడుస్తున్నపటికి వేతనాలు చెల్లించకుండా, కేవలం అందులో రాసుకున్న నిబంధనల మేరకు అప్పటి 400 మంది ఉద్యోగుల నియామకాలు చెల్లవు అని డీసీసీబీ బ్యాంకు సీఈఓ ఇచ్చిన సర్కిలర్ ని వ్యతిరేకిస్తూ సహకార ఉద్యోగులు బ్యాంకు ముట్టడి సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీ ఉద్యోగుల రాష్ట్ర అధ్యక్షులు తోట వెంకటరామయ్య అధ్యక్షతన ఆందోళన జరిగింది. ఆందోళనా శిబిరానికి హాజరై మాట్లాడిన డిసిసిబి బ్యాంకు సి.ఈ.ఓ ఆర్.వి.నరసింహారావు డిస్ట్రిక్ట్ లేవిల్ ఎన్ఫోర్స్మెంట్ కమిటీ ( %ఞాజుజ% )కన్వీనర్ గా కమిటీ నిర్ణయాన్ని అమలుచేసానని, ఉద్యోగుల వినతిపత్రాన్ని కమిటీ సమావేశంలో పెట్టి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. ఆనంతరం నాగమల్లితోట సెంటర్లో ఉద్యోగులు మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకినాడ జిల్లా అధ్యక్షులు ఆదినారాయణ, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ మాట్లాడుతూ 2019లో సహకార సంఘాల తీర్మానంతో, నియమ నిబంధనలు అనుసరించి 10 కోట్ల టర్నోవర్ కి ఆరుగురు ఉద్యోగులు ఉండాలన్న నిబంధన మేరకే 400 మంది ఉద్యోగుల నియామకాలు జరిగాయని తెలిపారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో సహకార సంఘాల టోటల్ టర్నోవర్ 250 కోట్లకు ఉండాల్సిన 1500 మంది ఉద్యోగుల స్థానంలో కేవలం 1200 మంది మాత్రమే ఉద్యోగులు పనిచేస్తున్నారని, ఇలాంటి పరిస్థితులలో 400 ఉద్యోగులను తొలగిస్తూ ఇచ్చిన సర్కిలర్ వల్ల సహకార వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని, దీని వల్ల రైతుల రుణాలపై ప్రభావంపడి వ్యవసాయం కుతుపడుతుందని విమర్శించారు. తక్షణం రైతాంగానికి, ఉద్యోగులకు వ్యతిరేకంగా ఇచ్చిన సర్కులర్ ఉపసంహరించుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనకు సిద్ధపడతామని హెచ్చరించారు. అవసరమైతే నిరవధిక సమ్మెకు వెళతామని, అంతవరకూ రాకుండా రాష్ట్ర ప్రభుత్వం కలుగజేసుకుని సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సిఐటియు ప్రధాన కార్యదర్శి నూకల బలరాం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు కె.వి.సత్యనారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షులు వై.రామచంద్రరావు, కాకినాడ జిల్లా కార్యదర్శి జి.సుధాకర్ వర్మ, కోశాధికారి జి.అప్పలరాజు, కోనసీమ జిల్లా కోశాధికారి బి.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.


## పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలు



**అల్లవరం,మేజర్‌న్యూస్ :** బోడసకుర్రు గ్రామంలో గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఆధ్వర్యంలో సోమవారం ఉదయం 9గంటలకు ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు మెయిన్ విలేజ్‌లో గ్రామ సచివాలయం- 1 వెళ్లే సిసి రోడ్డు భూమి పూజ చేశారు. అనంతరం బోడసకురు గ్రామంలో కరెంటు కోత వల్ల ప్రజల తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని గ్రామ సర్పంచ్ రొక్కాల విజయలక్ష్మి ఎమ్మెల్యే ఆనందరావు దృష్టికి తీసుకుని వెళ్లారు. గ్రామంలో టిడ్కో భవనాల వద్ద 30 కె.వి. సబ్ స్టేషన్ నుండి 24 అవర్స్ కరెంట్ బోడసకుర్రు గ్రామానికి కలపాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు దొంతుకూరు సత్తిబాబు రాజు, చింత శ్రీను, ముత్యాల బాబి, రోళ్ల శ్రీను, ఉప సర్పంచ్ అడపా వెంకటేశ్వరరావు, పాలకవర్గ సభ్యులు ఓలేటి పరమేశ్వరరావు, పొట్టు పోతి పోచమ్మ, ఐల నాగేశ్వరరావు, అడపా శ్రీను, సచివాలయ ఉద్యోగులు, పంచాయతీ కార్యదర్శి,వివిధ శాఖల కు చెందిన ఉద్యోగులు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పిజిఆర్‌ఎస్‌కు రెండు అర్జీలు

**- కమీషనర్ పద్మావతి**



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం పురపాలక సంఘ కార్యాలయంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) కార్యక్రమానికి రెండు అర్జీలు వచ్చినట్లు మున్సిపల్ కమీషనర్ కె.వి.పద్మావతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె తెలుపుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని మున్సిపల్ అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆర్వో వేదుల చంద్రశేఖరం, మేనేజర్ యు.జ్యోతిరాణి, టిపిఓ ఫణికుమార్, సి2 రాజీవ్, పలువురు మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సారా బట్టిపై పోలీసులు దాడి



**కిర్లంపూడి, మేజర్ న్యూస్ :** గెద్దనాపల్లి గ్రామంలో ఏలూరు కాలవ గట్టును ఆనుకుని రహస్యంగా సారాబట్టి నిర్వహిస్తున్నట్లు కిర్లంపూడి ఎస్సై సతీష్ కుమార్‌కు వచ్చిన సమాచారం మేరకు తన సిబ్బందితో దాడులు నిర్వహించారు.

జగ్గంపేట సిఐ వైర్ కే శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఎస్సై సోమవారం ఉదయం లైవ్ సారా బట్టిపై దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో సుమారు 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేశారు. 20 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా సారా తయారీకి పాల్పడుతున్న గెద్దనాపల్లి గ్రామానికి చెందిన వి.శ్రీను అనే వ్యక్తిని అదుపులోకి తీసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. అతనిని కోర్టు హాజరు పరచడం జరుగుతుందన్నారు.

## బిజెపి క్రియాశీల సభ్యునిగా ఎమ్మెల్యే నల్లమిల్లి



**అనపర్తి, మేజర్ న్యూస్ :** దేశ ప్రధాని, బిజెపి ఇతర అధిష్టాన నాయకులు పిలుపు మేరకు మన రాష్ట్రంలో చేపట్టిన భారతీయ జనతా పార్టీ సభ్యత నమోదు కార్యక్రమము అనపర్తి నియోజకవర్గంలో బిజెపి పార్టీ నాయకులు సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు. బిజెపి సభ్యత నమోదు కార్యక్రమంలో భాగంగా సోమవారం అనపర్తి నియోజకవర్గం బిజెపి కన్వీనర్ యం.శివరామకృష్ణంరాజు చేతుల మీదుగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి క్రియాశీల సభ్యత్వాన్ని స్వీకరించారు. బిజెపి సభ్యత్వ నమోదుకు ప్రజల్లో విశేష స్పందన లభిస్తుందని, ప్రజలు భారతీయ జనతా పార్టీని విశ్వసిస్తున్నారని, కూటమి ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసులు త్యాగాలను స్మరణ చేసుకుని రోజు "పోలీసు అమర దినోత్సవం"

**- మనం కంటి నిండా నిద్ర పోతున్నా మంతే అందుకు కారణం పోలీస్**
**- పోలీస్ అమరవీరుల దినం సందర్భంగా అసువులు బాసిన పోలీసు అమరవీరుల స్మారక స్థూపంకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్**
**- శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరవలేనివి.**
**- ప్రపంచమంతా నిద్రపోయిన మేల్కొని ఉండే ఒకేఒక్కశాఖ ఉద్యోగులు పోలీస్ శాఖ**
**- జిల్లా వ్యాప్తంగా ఈరోజు నుంచి 11 రోజులపాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తాం**
**- కలక్టర్ పి.ప్రశాంతి, ఎస్పి డీ నరసింహ కిషోర్**





**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** సోమవారం ఉదయం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా, తూర్పుగోదావరి జిల్లా పోలీసు కార్యాలయంలో వద్ద ఏర్పాటు చేయబడిన అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి,జిల్లా ఎస్పీ డి.నరసింహ కిషోర్ , జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి అంజలి ఘటించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ దేశ సార్వ భౌమాధికారాన్ని, దేశ పౌరులకు రాజ్యాంగం కల్పించిన ప్రజాస్వామ్యాన్ని రక్షించడంలో పోలీసులు ప్రదర్శించిన త్యాగాలను స్మరించుకునే రోజు అని తెలియజేశారు. పోలీసు శాఖలో ఉద్యోగం స్వీకరించిన నాటి నుండి ప్రమాదకరమైన ఘటనలు ఎదుర్కొంటూ దేనికి కూడా జడవకుండా/బెదరకుండా విధుల్లో బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దేశ రక్షణలో సైనికులు, సమాజ రక్షణలో పోలీసులు తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ప్రజల ధన,మానప్రాణాలరక్షణలో కీలకంఅన్నారు. అసువులు బాసిన కూడా వారిని రక్షించే గొప్ప ధైర్యము కలిగినటువంటి పోలీస్ వృత్తి అన్నారు.పోలీసు శాఖలో పని చేసే ప్రతి అధికారి, సిబ్బంది తన కోసం కాకుండా ప్రజల కోసమే పని చెయ్యాల్సి ఉంటుందన్నారు. ప్రజా శ్రేయస్సు కోసం, మేము ఉన్నాము అనే భరోసా సమాజానికి కలిగేటట్టుగా విధి నిర్వహణలో వారు ఎందరికో సహాయ సహకారాలు అందచేస్తున్న తీరుకి కలక్టర్ మనస్ఫూర్తిగా అభినందించారు.ఈ సందర్భంగా ఎస్పీ డి.నరసింహా కిషోర్ మాట్లాడుతూ... 1959లో, లద్దాఖ్‌లో ఇండియా చైనా బోర్డర్ వద్ద చైనీస్ ట్రూప్ అంబుష్ చేయగా ఆ కాల్పుల్లో 10 మంది భారత జవానులను మృతి చెందడంతో దేశవ్యాప్తంగా ప్రతి ఏటా అక్టోబర్ 21న పోలీసుల అమరవీరుల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నామని తెలియచేసారు. దేశవ్యాప్తంగా ఏడాది కాలంలో 214 మంది పోలీసులు అమరవీరులైనారు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇద్దరు(నరేంద్ర, గణేష్) పోలీసు సిబ్బంది విధి నిర్వహణలో ప్రాణాలు అర్పించి అమరవీరులైనారు. ఈరోజు నుంచి వచ్చే 11 రోజుల పాటు పోలీస్ అమరవీరుల సంస్కరణ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అలాగే పోలీసు కుటుంబాల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తామని, పోలీసు డిపార్ట్మెంట్ వారికి ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఈసందర్బంగా ఎస్పీహామీఇచ్చారు. అమరవీరుల పవిత్ర ఆత్మ శాంతించాలని,దేశంలో విధినిర్వహణలో మరణించి నటువంటి కుటుంబాలకు ప్రగాఢమైన సానుభూతిని తెలియజేశారు.అనంతరం పి. శ్రీదేవి , ప్రకాష్ నగర్ పోలీస్ స్టేషన్ తూర్పుగోదావరి జిల్లా పోలీస్ విభాగంలో విధులు నిర్వహిస్తూ అనారోగ్య కారణంగా మరణించినారు. ఈ సందర్భంగా ఆమె భర్త శేషు ప్రసాద్ కు అడిషనల్ కార్పస్ ఫండ్ క్రింద లక్ష రూపాయలు, ఆదరణ పథకం కింద లక్ష రూపాయలు, ఫ్లాగ్ ఫండ్ కింద 25 వేల రూపాయల చెక్కులను జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేసినారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్.చిన్ని రాముడు, మున్సిపల్ కమీషనర్ కేతన్ గార్గ్,అడిషనల్ ఎస్పీ(లాఅండ్ ఆర్డర్) అల్లూరి వెంకట సుబ్బరాజు ఇన్స్పెక్టర్( ఎస్‌బి)అనసూరి శ్రీనివాసరావు, డిఎస్పీలు, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్సైలు మరియు సిబ్బంది హాజరై పోలీసు అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించి, స్థూపం వద్ద పుష్పాంజలి ఘటించారు.

## పీజీఆర్ఎస్‌కు 438 అర్జీలు



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమంలో (పీజీఆర్ఎస్)అందినఅర్జీలపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువు లోగా పరిష్కారించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులోజరిగినప్రజాఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాలో జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా..ట్రైనీ కలెక్టర్ హెచ్‌ఎస్.భావనా, డీఆర్వో డా. డి.తిప్పేనాయక్, జెడ్పీ సీఈవో వి.వి.వి.ఎస్.లక్ష్మణ రావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, సీపీవో పీ.త్రినాథ్ లతో కలిసి హాజరై, ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు,భూమివివరాలు ఆన్‌లైన్లో నమోదు,ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరువంటి అంశాలకుచెందినమొత్తం-438అర్జీలు అందాయి .సందర్భంగా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వివిధ శాఖలకు అందిన వినతులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని జేసీ రాహుల్ మీనాఅధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వివిధశాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసుల త్యాగాలు స్మరణం చేసుకునే రోజు


**పోలీసు అమర వీరుల సంస్మరణ దినం**
**- డిఎస్‌పి డి.శ్రీహరిరాజు**




**పెద్దాపురంరూరల్ మేజర్‌న్యూస్ :** పోలీసు అమర వీరుల దినోత్సవం సందర్భంగా సోమవారం పెద్దాపురం పోలీస్ స్టేషన్ ఎస్సై వి.మౌనిక ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద పోలీసు అమర వీరుల సంస్మరణ దినం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పెద్దాపురం డిఎస్‌పి డి.శ్రీహరిరాజు పాల్గొని మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణలో పోలీసుల త్యాగాలు స్మరణ చేసుకునే రోజు పోలీసు అమర వీరుల సంస్మరణ దినమని, ప్రతీ సంవత్సరం అక్టోబర్ 21వ తేదిన ఈ దినం జరుపుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. శాంతిభద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసు అమర వీరుల త్యాగాలు మరువలేనివని, ప్రపంచం అంతా నిద్రపోయిన మేల్కొని ఉండే ఒకే ఒక శాఖ పోలీసు శాఖ అని దేశ రక్షణలో సైనికులు, సమాజ రక్షణలో పోలీసులు తీసుకున్న ఈ ఉద్యోగ బాధ్యత ప్రజల ధన, మాన, ప్రాణ రక్షణలో కీలకమన్నారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్ నుండి మున్సిపల్ సెంటర్, మెయిన్‌రోడ్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్సై సతీష్, ఎఎస్సై వెంకటరమణ, పోలీస్ సిబ్బంది భావన్నారాయణ, శ్రీనివాస్, పలువురు పోలీస్ సిబ్బంది, పలు పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

### "పిజిఆర్ఎస్ - మీకోసం"లో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో పరిష్కరించాలి

**- ఆర్డీవో ఆర్.కృష్ణ నాయక్**



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ప్రతి అర్జీని పరిశీలించి** అర్జీదారునికి పూర్తి స్థాయిలో పరిష్కారం చెయ్యాలని ఆర్డీఓ ఆర్. కృష్ణ నాయక్ సూచిం చారు. సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" వేదిక లో వచ్చిన అర్జీలను డివిజన్ స్థాయి అధికారులతో కలసి స్వీకరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఆర్ కృష్ణ నాయక్ మాట్లాడుతూ "పి జి ఆర్ ఎస్ - మీ కోసం" ద్వారా ప్రజల నుంచి 5 అర్జీలను స్వీకరించడం జరిగిందన్నారు.

ప్రతి అర్జీని నిర్ణీత కాల వ్యవధిలో పరిష్కరించి దరఖాస్తుదానికి న్యాయం చేయాలని అధికారులకు సూచించారు. రాజమహేంద్రవరానికి చెందిన పట్నాల కామేశ్వర చారి తనకు రైస్ కార్డు ఇప్పించవ లసిందిగా కోరుట. కోరుకొండ గ్రామానికి చెందిన ఎం మంగ అనే మహిళ తన భూమిని రి సర్వే చేయించవలసిందిగా అర్జీ దరఖాస్తు. కోరుకొండకు చెందిన అంగార రాఘవ భూసేకరణలో తన భూమిని తీసుకున్నందున భూసేకరణ పరిహారాన్న ఇప్పించవల సిందిగా కోరుట.

రాజమహేంద్రవరానికి చెందిన నిట్టల శ్రీరామమూర్తి అనే వృద్ధునకు వృద్ధాప్య పింఛను ఇప్పించవల సిందిగా దరఖాస్తు. రాజమహేంద్రవరానికి చెందిన గార నాగ కుమారి తన బంధువులు తనపై దాడి చేస్తున్నందున రక్ష కల్పించవలసిందిగా కోరుట. ఈ కార్యక్రమంలో డివిజన్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను సత్వరం పరిష్కరించాలి

**- డయల్ యువర్ కమిషనర్,**
**ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక నిర్వహించిన అదనపు కమిషనర్ సుధాకర్**




**కాకినాడ, మేజర్ న్యూస్ :** డయల్ యువర్ కమిషనర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థకు వచ్చే సమస్యల అర్జీలకు సత్వర పరిష్కారం చూపాలని కాకినాడ నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కేటీ సుధాకర్ నగరపాలక అధికారులను ఆదేశించారు. సోమవారం కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో ఉదయం 9.30 నుంచి 10.30 గంటల వరకు నిర్వహించిన డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా సుమారు 16 మంది ఫోన్ చేసి తమ సమస్యలను ఆధికారులకు వివరించారు. అనంతరం నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థలో అదనపు కమిషనర్ సుధాకర్ నేరుగా ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలను స్వయంగా విని.. పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు. డ్రెయిన్లు ఆక్రమించి నిర్మాణాలు, ప్రైవేటు స్థలాల్లో ఆక్రమణలు, శానిటేషన్ మెరుగుపరచాలని.. ఇలా టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ ఇలా పలు సమస్యలపై సుమారు 38 వరకు అర్జీలు అందాయి. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. పరిష్కరించిన అర్జీల వివరాలు ఆన్‌లైన్‌లో పొందుపరచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ మనోహర్, ఎంహెచ్ డాక్టర్ పృథ్వీచరణ్, మేనేజర్ శిరీష్, ఏసీపీ నాగశాస్త్రులు, టీపీఆర్వో శైలజ, మెప్మా సిటీ మిషన్ మేనేజర్ డి.వెంకట్రాజు, ఏడీహెచ్ సిరిల్ ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీ విద్యార్థులకు విప్రో కంపెనీలో ఉద్యోగాలు



**అనపర్తి, మేజర్‌న్యూస్ :** నిరంతర కృషి, పట్టుదలతోను, సరైన విద్యా బోధనతోను ఉన్నత విద్యను పూర్తి చేసుకుంటేనే తప్ప నేటి కాలంలో ఉద్యోగాలు సాధించడం కష్టమే. అయితే స్థానిక శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజీలో తాజాగా జరిగిన విప్రో క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఐదుగురు విద్యార్థినిలు ఉద్యోగాలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలిపారు. విప్రో కంపెనీ నిర్వహించిన ఈ క్యాంపస్ ఇంటర్వ్యూలలో సాపిరెడ్డి పావనిదుర్గ, తాడి ఉమాసిరిమహాలక్ష్మి, యాదాల రేణుక, వల్లూరి సంగీత, కర్రి సత్యవేణి బిజినెస్ ట్రైనీలుగా ఎంపికయ్యారని ప్రిన్సిపాల్ తేతలి రామభద్రారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఎమ్.ఎన్.ఆర్ విద్యాసంస్థల చైర్మన్ మల్లిడి అనంత సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఇంకా అనేక మంది విద్యార్థిని విద్యార్థులు సెలెక్ట్ అవ్వాలని, ఈ అవకాశాన్ని విద్యార్థిని విద్యార్థులు ఉపయోగించుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థినీ విద్యార్థులను సత్యభామ ఇంగ్లీష్ మీడియం స్కూల్ డైరెక్టర్ మల్లిడి మాధవిలత, శ్రీ సాయి మాధవి డిగ్రీ కాలేజ్ మల్లంపూడి ప్రిన్సిపాల్ ఎన్. నవీన్, ఎమ్.ఎన్.ఆర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ తాడి సతీష్ రెడ్డి, సత్యభామ స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ అమన్ రషీద్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

## పోలీస్ అమరవీరులకు ఘన నివాళులు

**- నివాళులర్పించిన జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్**
**- అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి హాజరైన పలువురు ప్రజాప్రతినిధులు**







**కాకినాడ, మేజర్ న్యూస్ :** దేశ రక్షణ, సమాజ భద్రత కోసం సాయుధ దళాలు, పోలీసు సిబ్బంది అహర్నిశలు విధులు నిర్వహిస్తున్నారని, విధి నిర్వహణలో అశువులు బాసిన అమరవీరుల త్యాగాలు మరువలేనివని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి పేర్కొన్నారు.
సోమవారం పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా కాకినాడ పాత జిల్లా పోలీసు కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, పెద్దాపురం, జగ్గంపేట శాసనసభ్యులు నిమ్మకాయల చినరాజప్ప, జ్యోతుల నెహ్రూ, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ.భాస్కర రావు, ఏఆర్ అదనపు ఎస్పీ ఎస్.శ్రీనివాసరావు తదితరులు పుష్పగుచ్ఛాలు ఉంచి అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 1959, అక్టోబరు 21న ఇండో-టిబెటన్ సరిహద్దులో దేశ రక్షణ విధులు నిర్వహిస్తూ చైనా సైనికుల దాడిని వీరోచితంగా ఎదిరించి ప్రాణాలు కోల్పోయిన సీఆర్‌పీఎఫ్ పోలీస్ వీరుల త్యాగాలను స్మరించుకుంటూ దేశంలో ఏటా అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామన్నారు. నిత్యం మనకు రక్షణ కల్పిస్తూ ప్రాణాలర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలను గుర్తు చేసుకోవడం మనందరి బాధ్యత అన్నారు. విధి నిర్వహణలో అమరులైనవారి స్ఫూర్తితో ప్రతి పోలీసు అధికారి, ప్రతి పౌరుడు దేశం కోసం తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఆయన తెలిపారు.

ఇదే స్ఫూర్తి కొనసాగిస్తూ అమరులైన ఎంతోమంది త్యాగధనుల ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. పోలీస్ శాఖ రేయింబవళ్లు చేస్తున్న ఈ కృషికి ప్రజలందరూ తప్పని సరిగా సహకారం అందించాలని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ పట్టుదల, ఓర్పు, సహనం, సాహసం, త్యాగాలకు మారుపేరుగా పోలీస్ దళాలు నిలుస్తున్నాయన్నారు. అసాంఘిక శక్తులను అరికట్టేందుకు పోలీసులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారన్నారు. 2023, సెప్టెంబర్ 1 నుంచి 2024, ఆగస్టు 31 వరకు దేశంలో 216 మంది, రాష్ట్రంలో ఇద్దరు విధి నిర్వహణలో అశువులు బాసారని..వారి త్యాగాలు మరువలేనివని ఎస్పీ విక్రాంత్ పాటిల్ పేర్కొన్నారు.పెద్దాపురం శాసనసభ్యులు నిమ్మకాయల చిన్నరాజప్ప మాట్లాడుతూ దేశం కోసం సరిహద్దుల్లోనే కాకుండా దేశం లోపల కూడా సాయుధ బలగాలు, పోలీసులు సేవలందిస్తున్నారన్నారు. అమరవీరుల కుటుంబాలను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించి వారికి ప్రభుత్వం నుంచి పట్టాలు ఇవ్వాలని నిర్ణయించడం జరుగుతుందన్నారు. ఎంతోమంది త్యాగధనులు దేశ సరిహద్దుల్లో తమ ప్రాణాలు అర్పించారన్నారు. మన కోసం ఎంతో త్యాగం చేస్తున్నారని అదేవిధంగా పోలిస్ అధికారులు శాంతిభద్రతలను కాపాడడంలో రాత్రింబవళ్లు పనిచేస్తున్నారన్నారు. గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో విధి నిర్వహణలో ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను స్మరించుకుంటూ ఘన నివాళులు అర్పించడం జరిగిందని ఎమ్మెల్యే చినరాజప్ప తెలిపారు.ఈ కార్యక్రమంలో కాకినాడ, పెద్దాపురం డీఎస్పీలు రఘువీర్ విష్ణు, కె.శ్రీహరిరాజు ఇతర పోలీసు అధికారులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఐక్యంగా ఉంటేనే గ్రామాల అభివృద్ధి సాధ్యం

**- రూ.70 లక్షల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప**



**సామర్లకోట, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లోని నాయకులంతా ఐక్యంగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప,జనసేనజిల్లాఅధ్యక్షులుతుమ్మల రామ స్వామి(బాబు)లుపిలుపునిచ్చారు.సామర్లకోటమండలం మాధవ పట్టణం గ్రామంలో పల్లె పండగ కార్యక్రమంలో రూ. 70లక్షల నిధులతో చేపట్టే సిసి రోడ్లు, అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే చిన రాజప్ప, తుమ్మల బాబులు కలసి శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వం ద్వారా మాత్రమే సాధ్యమవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానేఅనేకఅభివృద్ధిపనులు ప్రారంభించడం జరిగిందన్నారు. దీపావళికు ఉచిత గ్యాస్ అందిస్తుండగా త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం పథకాలు కూడా అందుబాటులోకి వస్తున్నట్టు ఎమ్మెల్యే చెప్పారు. ఇంకా అన్ని రహదారుల నిర్మాణాలు జరగనున్నట్టు చెప్పారు. అయితే గ్రామంలో ఉన్న నాయకులంతా పార్టీలను ప్రక్కనబెట్టి కలసి ఉంటే గ్రామం అంతా అన్నివిధాలా అభివృద్ధి చెందుతుందని సూచించారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచి మేడిశెట్టి సుగుణమ్మ, ఎంపిడివో కె హిమ మహేశ్వరీ, మాజీ ఎంపీపి మేడిశెట్టి వీరభద్రం, నాయకులు వెంకటేష్ బాబు, నాని, ప్రసాద్, పిల్లి శ్రీను, తుమ్మల లోవరాజు, వార్డు సభ్యులు, పంచాయితీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామీణ యువతకు స్కిల్ కాలేజ్‌లో ఉద్యోగ ఉపాధి శిక్షణలు

**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** తూర్పుగోదావరి జిల్లా కలెక్టరేట్ భవన ప్రాంగణం నందు గల, రాజమహేంద్రవరం పార్లమెంటరీ నియోజక వర్గ "స్కిల్ కాలేజ్‌లో,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్ స్ట్రక్షన్ల సంయుక్త ఆధ్వర్యంలో "సీడాప్-డిడియూ- జికేవై" పథకంద్వారా...18సం నుండి 35సం. వయోపరిమితి గల గ్రామీణ యువతకు, వృత్తి శిక్షణల ద్వారా, ఉపాధి అవకాశాలను కల్పించేందుకై శిక్షణా తరగతులు నవంబర్ మొదటి వారంలో ప్రారంభం కానున్నాయి.ఉచిత భోజన వసతి సదుపాయాలు,స్టడీ, సేఫ్టీ మెటీరియల్స్‌ను అందిస్తూ, కన్స్ట్రక్షన్ రంగానికి చెందిన "సర్వేయర్ కోర్స్‌కు శిక్షణ మరియు ఉపాధి కల్పన జరుగుతుంది. నిర్ణీత వేళలో బోధన,ఆన్ జాబ్ ట్రైనింగ్ వృత్యంతర శిక్షణలతో శిక్షణా కార్యక్రమం మూడు నెలలు పైగా ఉంటుంది. ఈకోర్స్‌లకు అనుబంధంగా ఇంగ్లీష్,ఐ.టి, సాఫ్ట్ స్కిల్స్‌నూ బోధిస్తారు.ఈకోర్స్‌లలో ప్రవేశానికి,"సర్వేయర్"కు, ఇంటర్మీడియట్ లేదాఐ.టి.ఐ సివిల్,డిప్లొమా సివిల్ లేదా బి.టెక్ సివిల్ చేసిన వారు అర్హులు.సర్వేయర్ కోర్స్‌లో ప్రవేశం కోరే వారు నమోదుకై :నాక్ ఫాకల్టీ వి.బి.పి జయలక్ష్మి 9666770760 ను సంప్రదించండి. నైపుణ్యాభివృద్ధి సంస్థ-తూర్పు గోదావరి జిల్లా-స్కిల్ కాలేజ్ కోఆర్డినేటర్ డాక్టర్ అల్లంరాజు శ్రీరామచంద్రమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## చీడిపాలెం, బూసులపాలెంలో ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాలు



**రాజవొమ్మంగి, మేజర్‌న్యూస్ :** మండలంలోని లాగరాయి పిహెచ్‌సి పరిధిలోని చీడిపాలెం, బూసులపాలెం గ్రామాలలో సోమవారం ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరాలు నిర్వహించారు. వైద్యాధికారి ఎం నాగార్జున వివిధ రుగ్మతలతో బాధపడుతున్న 36 మందికి వైద్య పరీక్ష నిర్వహించి ఉచిత మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన కల్పించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. ఎమ్మె ల్ హెచ్ పి సుష్మ, హెల్ప్ అసిస్టెంట్ సోమి నాయుడు, 104 డిఈఓ శ్రీనివాస్, పైలెట్ కనకరాజు,ఆశ వర్కర్లు సేవలు అందించారు.

## సభ్యత్వ నమోదు కార్యక్రమానికి పార్టీ శ్రేణులు తప్పక హాజరు కావాలి



ఎటపాక, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమం అక్టోబర్ 26వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో రంపచోడవరం నియోజవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, తెలుగు యువత అధ్యక్షులు మఠం విజయభాస్కర్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులతో అక్టోబర్ 23వ తేదీన అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు గ్రామంలో ప్రజా దర్బార్ వేదిక వద్ద సమావేశం కానున్నారని,ఈసమావేశానికి ఎటపాక మండల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర పార్లమెంటు అధ్యక్షులు, నియోజక వర్గం, మండల పంచాయతీ, క్లస్టర్, బూత్, యూనిటీ ఇన్చార్జిలు, ఎస్సీ సెల్, బీసీ సెల్, ఎస్టి సెల్ అధ్యక్షులు, పార్టీ సభ్యులు, ఇతర అన్ని విభాగాల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎటపాక మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పుట్టి రమేష్ బాబు కోరారు.

## తాళ్ళూరి వారి సత్రం ఆర్థిక సహాయంతో పాఠశాలకు బోర్‌వెల్ ఏర్పాటు



పెద్దాపురం,మేజర్‌న్యూస్ : పెద్దాపురం పట్టణంలో గల తాళ్ళూరి వారి సత్రం అధ్యక్షులు మరియు ప్రముఖ వైద్యులు తాళ్ళూరి శేఖర్ సోమవారం పెద్దాపురం మండలంలోని జె.తిమ్మాపురం గ్రామంలో మండల ప్రజాపరిషత్ ప్రాథమిక పాఠశాల నందు విద్యార్థులకు మంచినీటి సౌకర్యార్థం బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా సత్రం అధ్యక్షులు డా.తాళ్ళూరి శేఖర్ మాట్లాడుతూ సుమారు రూ.1,80,000లు ఖర్చు చేసి బోర్‌వెల్‌ను ఏర్పాటు చేసి సత్రం ద్వారా పాఠశాలకు అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వర్మ, తాళ్ళూరి ప్రసాద్, తాళ్ళూరి సురేష్, తాళ్ళూరి కామేష్, ఉపాధ్యాయులు దత్తు,లక్ష్మీ, లలిత, సీతారాంకుమార్, దుర్గాప్రసాద్, మహాలక్ష్మీ, గ్రామ పెద్దలు, విద్యార్థులు, వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

# జెఎన్టీయుకెలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు







కాకినాడ, మేజర్‌న్యూస్ : జెఎన్‌టియుకె ప్రాంగణంలో సోమవారం ఉదయం అలూమ్ని ఆడిటోరియం నందు జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ మరియు అసోసియేషన్ ఆఫ్‌ఫుడ్ సైంటిస్ట్స్& టెక్నాలజిస్ట్స్ ఇండియా (ఏఎఫ్ఎస్‌టిఐ) కాకినాడ ఛాప్టర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 'మెరుగైన జీవితం మరియు మంచి భవిష్యత్తు కోసం ఆహార హక్కు' అనే నినాదంతో ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేయగా విశిష్ట అతిథిగా విశాఖపట్నంలోని సెంట్రల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫిషరీస్ టెక్నాలజీ (సిఐఎఫ్‌టి) ఎమిరిటస్ సైంటిస్ట్ డా.ఎం.ముక్తేశ్వర్ ప్రసాద్, గౌరవ అతిథులుగా రెక్టార్ ప్రొ.కె.వి.రమణ,ఇన్‌ఛార్జిరిజిస్ట్రార్ ప్రొ.వి.రవీంద్ర నాథ్‌లు వేదికనలంకరించారు. జెఎన్‌టియుకె స్కూల్ ఆఫ్‌ఫుడ్ టెక్నాలజీ విభాగాధిపతి డా.ఎం.రమేష్ కార్యక్రమానికి అధ్యక్షత వహించి స్వాగతం పలుకగా అతిథులు జ్యోతిప్రజ్వలన గావించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఉపకులపతి ప్రొ.కె.వి.ఎస్.జి.మురళీకృష్ణ మాట్లాడుతూ మానవ జీవితంలో ఆహారం అనేది అత్యంత అవసరమైనది, ఆహారంతోనే జీవన మనుగడ సాగుతుందన్నారు. ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, ఆహార పదార్థాల ఉత్పత్తుల కొరకు మరియు నూతన ఆవిష్కరణలపై పరిశోధనలు చేయాలని సూచించారు. మొక్కల ద్వారా మరిన్ని ఆహార ఉత్పత్తులను తయారుచేసేలా కృషి చేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలోని లేబొరేటరీలో ఆహార పదార్థాలను పరీక్షించేందుకు అత్యాధునిక టెస్టింగ్ సదుపాయాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర విభజన తర్వాత ప్రభుత్వం ఆధ్వర్యంలో అన్ని వసతులు కలిగిన ఇటువంటి ప్రయోగశాలలు ఇక్కడ తప్ప ఎక్కడా లేవు కాబట్టి ప్రభుత్వం వివిధ జిల్లాల నుంచి ఆహార నమూనాలు పంపించినట్లయితే అన్ని రకాల పరీక్షలు నిర్వహించడానికి యూనివర్శిటీలోని లేబొరేటరీ అందుబాటులో ఉందన్నారు. ఈసదుపాయాన్ని ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటే ప్రభుత్వపరంగా బాగుంటుందన్నారు. సిఐఎఫ్‌టి ఎమిరిటస్ సైంటిస్ట్ డా. ఎం.ముక్తేశ్వర్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రతీ మనిషి తన జీవితంలో సుమారుగా 35 టన్నుల ఆహారాన్ని తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రపంచంలో ప్రతీ ఏటా అత్యధికంగా ఆహారాన్ని వృధా చేస్తున్నారన్నారు. పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించవచ్చునన్నారు. ప్రపంచంలో ఎంతోమంది ప్రజలు సరైన పోషక పదార్థాలు అందక రోగాల బారిన పడుతున్నారన్నారు. ప్రజలు ఆకలితో అలమటించకుండా చూడాల్సిన బాధ్యత ఫుడ్ ఇంజనీరింగ్ విద్యార్థులపై ఉందన్నారు. రెక్టార్ ప్రొ. కె.వి.రమణ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన సమాజంగా రూపొందాలంటే విద్యార్థి దశ నుండే బయట లభించే ఆహారాన్ని (జంక్ ఫుడ్) తీసుకోవడం నివారించాలన్నారు. ఆహారానికి ఎంత ప్రాధాన్యతను ఇస్తామో నీటికి కూడా అంతే ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మనకు ఆహారాన్ని అందించే రైతులను దృష్టిలో పెట్టుకుని సులువైన పద్ధతులలో వ్యవసాయం చేసేలా, ప్రజలకు నాణ్యమైన ఆహారం లభించేలా ఫుడ్ ఇంజనీర్లు తమ పరిశోధనలను చేపట్టాలని సూచించారు. ఇన్‌ఛార్జి రిజిస్ట్రార్ ప్రొ. వి.రవీంద్రనాథ్ మాట్లాడుతూ ఆహార ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకుని జెఎన్‌టియుకె యూనివర్శిటీలో లైఫ్ సైన్సెస్ కోర్సులను ప్రారంభించడం జరిగిందన్నారు. మనిషి పుట్టుక నుండి మరణించే వరకు ప్రతీ రోజు ఆహారం కావాలన్నారు. స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగంలో ఇవే కాకుండా ఆహార పరిశ్రమలు మరియు ఆహార తయారీ విభాగాలలో పనిచేసే వారికి ఎఫ్ఎస్ఎస్ఏఐలో గల ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్&సర్టిఫికేషన్ ట్రైనింగ్ పార్ట్‌నర్ డా. రమేష్ మాలోతు రాష్ట్రంలో ఒక్కరే ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అనంతరం స్కూల్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన వారికి అతిథులు బహుమతులను అందజేశారు. ఏఎఫ్ఎస్‌టిఐ కాకినాడ ఛాప్టర్ సెక్రటరీ ఎం.చంద్రిక కార్యక్రమానికి వందన సమర్పణ గావించారు. ఈ కార్యక్రమంలో జెఎన్‌టియుకె ఐక్యూఏసిఇన్‌ఛార్జిడైరెక్టర్‌ప్రొ. ఎం.హెచ్.ఎం.కృష్ణ ప్రసాద్, అధ్యాపకులు, జెఎన్‌టియుకె మరియు అనుబంధ కళాశాలలు, ప్రభుత్వ కళాశాలలు, రాజమహేంద్రవరంలోని ఆదికవి నన్నయ యూనివర్శిటీల నుండి విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 'దీపావళి' లైసెన్స్‌లకు 25లోగా దరఖాస్తు చేసుకోవచ్చు



రంపచోడవరం, మేజర్ న్యూస్ : దీపావళి సామాన్లు అమ్మే వ్యాపారులు ఈనెల 25వ తేదీ లోపు ఏడు మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలలో లైసెన్సుల కొరకు దరఖాస్తులు సమర్పించాలని దీపావళి సామాన్లు అమ్మే వారిని రంపచోడవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా రంపచో డవరం సబ్ కలెక్టర్ కల్పశ్రీ మాట్లాడుతూ ఈ నెలలో జరగబోవు దీపావళికి దీపావళి మందు గుండు సామాన్లు అమ్మేవారు ఈనెల 25వ తారీకు లోపు ఏడు మండలాల్లోని తాసిల్దార్ కార్యాలయాలలో దరఖాస్తులు సమర్పించాలని ఆమె తెలిపారు. దీపావళి సామాన్లు అమ్మేవారు ఊరి చివర్లో తాసిల్దార్లు నిర్ణయించిన ప్రదేశంలో లైసెన్సులు పొందినవారు మాత్రమే దీపావళి సామాన్లు అమ్మాలని,లేనియెడల చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## గుర్తేడులో నేడు ప్రత్యేక వైద్య శిబిరం



రంపచోడవరం, మేజర్‌న్యూస్ : వై.రామ వరం మండలం ఎగువ ప్రాంతంలోని నాలుగు పంచాయితీల ప్రజలకు వివిధ వ్యాధులతో బాధపడుతున్నవారికి వైద్య సేవలు అందించేవిధంగా ప్రత్యేక మెడికల్ క్యాంపు గుర్తేడు ఏర్పాటు చేయడం జరుగుతుందని రంపచో దవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం పేర్కొన్నారు. సోమవారం రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కట్టా సింహాచలం మాట్లాడుతూ ఈనెల 22వ తారీఖున గుర్తేడు గిరిజన సంక్షేమశాఖ బాలుర వసతి గృహంలో గుర్తేడు, పాతకోట, ధారగడ్డ,బొడ్డగండిపంచాయతీ పరిధిలోని గ్రామాలలో గిరిజనులకు వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు అందజేసే విధంగా ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వైద్య శిబిరంలో దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నవారిని గుర్తించి మెరుగైన వైద్య సేవలు అందించడం కొరకు రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈవైద్య శిబిరం ఏర్పాటు కొరకు వైద్యాధికారులు ముకేంద్ర,కృష్ణ,రాణి శిరీష,సంతోష్‌లను నియమించడం జరిగిందని, అదేవిధంగా ఈ ప్రత్యేక వైద్య శిబిరం నిర్వాహన ఏర్పాట్లు పరివేక్షించాలని రంపచోడవరం ఏడిఎం అండ్ హెచ్‌ఓ డాక్టర్ జి. శిరీషను నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. వై.రామవరం మండలం ఎగువ ప్రాంతంలోని గుర్తేడు, ధారగడ్డ, పాతకోట,బొడ్డగండి పంచాయతీలకు సంబంధించిన గిరిజనులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగపరచుకోవాలని ప్రాజెక్ట్ అధికారి తెలియజేయడం జరిగింది.

## సామర్లకోటలో పోలీస్ అమరవీరుల దినోత్సవం



సామర్లకోట, మేజర్‌న్యూస్ : పోలీసు అమరవీరుల దినోత్సవాన్ని సోమవారం పెద్దాపురం సబ్‌డివిజన్ పరిధిలో సామర్లకోట పట్టణంలో సిఐ కృష్ణ భగవాన్ ఆధ్వర్యంలో ఘనంగా సోమవారం నిర్వహించారు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులలో అసువులు బాసిన పోలీసుఅమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. సామర్లకోట రైల్వే స్టేషన్ ఆపోజిట్ పోలీస్ ట్రాఫిక్ అవుట్ పోస్ట్ దగ్గర నుండి రింగ్ సెంటర్ వరకు విద్యార్థులతో ఆటోడ్రైవర్లతో పోలీస్ సిబ్బందితో ర్యాలీని నిర్వహించారు. అంతకుముందు పోలీసు అమరవీరుల చిత్రపటాల వద్దనివాళులుఅర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై మూర్తి, ట్రాఫిక్ ఎస్ఐ అడపా గరగారావు, తదితర సామర్లకోట పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలతో ఆదిత్య జన్మదిన వేడుకలు





కాకినాడ, మేజర్‌న్యూస్ : రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్బు పూర్వపు కార్యదర్శి ఇన్నోదయా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ అధికారి వడ్డాది ఆదిత్య జన్మదిన వేడుకలు సేవా కార్యక్రమాలతో నిర్వహించుకోవడం పట్ల పలువురు హర్షాన్ని వ్యక్తం చేస్తున్నారు. రోటరీ చేయూతభవన్‌లో ఆదిత్య జన్మదిన వేడుకలు హాస్టల్ విద్యార్థులతో నిర్వహించుకున్నారు. తొలుత చేయూత సంస్థ వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవి స్వాగతం పలికారు అనంతరం చిన్నారులతో కలిసి కేక కట్ చేసి చిన్నారులు తినిపించారు. అనంతరం పిల్లలందరికీ నోటి పుస్తకాలు, పెన్నులు, పెన్సిల్లు, బిస్కెట్లు, పౌష్టిక ఆహార బాక్సులను ఆదిత్య పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో ఆదిత్య ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడమే కాక ఆరోగ్య శిభిరాలను నిర్వహించడం లోనూ ప్రాధాన్యత ఇస్తారని అన్నారు. చేయూత ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్ విద్యార్థులతో కలిసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించడం కాక వారందరికీ స్వయంగా విందు భోజనాన్ని వడ్డించారు. వడ్డాది ఆదిత్య మాట్లాడుతూ సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విద్యార్థులకు మరియు ప్రజలకు మేలు చేయాలన్నదే తన లక్ష్యమన్నారు. రోటరీ గోల్డెన్ జూబ్లీ క్లబ్ లో అందరితో కలిసి విద్య, వైద్య, ఆరోగ్య ఇలా అనేక కార్యక్రమాలను నిర్వహించడం అదృష్టంగా భావిస్తున్నాను అని చెప్పారు. తమ సంస్థ అయిన ఇన్నోదయ ఆధ్వర్యంలో రోటరీ వృద్ధాశ్రమంతో పాటు అనేక ప్రాంతాలలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగిందని చేయూత భావన లో కూడా త్వరలో ఆరోగ్య శిబిరాన్ని నిర్వహిస్తానని అన్నారు. పిల్లలతో మరియు సేవా కార్యక్రమాలతో తన జన్మదిన వేడుకలను నిర్వహించుకోవడం ఎంతో ఆనందాన్ని కలిగించడమే కాక మధుర జ్ఞాపకాలుగాఉంటుందన్నారు. కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ మృతుల కుటుంబానికి పలువురి పరామర్శ



సామర్లకోట,మేజర్‌న్యూస్ : సామర్లకోట వీర్రాఘవపురంలో విద్యుత్ షాక్‌తో తల్లి కొడుకు మృతిచెందిన బాధిత కుటుంబాన్ని పెద్దాపురం నియోజకవర్గ వైస్సార్సీపీ ఇంచార్జీ దవులూరి దొరబాబు, పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చిన్నారాజప్ప తనయులు నిమ్మకాయల రంగనాగ్ లు సోమవారం పరామర్శించారు. విద్యుత్ షాక్ ప్రమాదంలో 24 గంటల వ్యవదిలో చిట్టి మని పద్మ (40) కొడుకు చిట్టిమని విశ్వేస్( నాని)(23) లు మృతిచెందటం పట్ల వారు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే తనయులు రంగనాగ్ భాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా కుటుంబాన్ని పరామర్శించిన వారిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ ఉబాజాన్‌మోజేష్,రాష్ట్ర వైఎస్ఆర్సిపి అయ్యరకా విభాగం అధ్యక్షులు ఆవాల లక్ష్మీనారాయణ, కౌన్సిలర్లు పాగా సురేష్,సేపెని సురేష్,చిట్టిమాని శ్రీనివాస్, పాలిక చంటి, రెడ్నందొరబాబు,ఇరుసుమల్ల సాయి,వారాసుధాకర్, జ్యోతుల నాగు, తెదేపా నాయకులు బడుగు శ్రీకాంత్,కంటేజగదీశ్,బలుసు వాసు ,ప్రభుత్వఆసుపత్రి కమిటీ సభ్యులు బి.రామలక్ష్మి, తదితరులున్నారు.

## పల్లె పండుగలో భాగంగా జగ్గంపేటలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



జగ్గంపేట,మేజర్‌న్యూస్ : కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాలలో భాగంగాజగ్గంపేటఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై ,జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్, ద్వమా పిడి అడపా వెంకటలక్ష్మిలతో కలిసి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారు. తొలుత జగ్గంపేట గ్రామం సచివాలయం2, సచివాలయం 1, సచివాలయం 3లలో నిర్మించినున్న సిమెంట్ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అనంతరం సీతానగరం, గొల్లలగుంట గ్రామాలలో నిర్మిస్తున్న సిమెంట్ రోడ్డుకు,డ్రైన్ నకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ జగ్గంపేట పంచాయతీ పరిధిలో మూడు కోట్ల 28 లక్షల పనులు ప్రారంభిస్తున్నామని రెండో సచివాలయం కు ఒక కోటి 33 లక్షలు, ఒకటవ సచివాలయం కు 40 లక్షలు, మూడవ సచివాలయం కు 65 లక్షలు ఈ పంచాయతీ లో గల సీతానగరం గ్రామానికి 70 లక్షలు 5వ సచివాలయంలో గల కాపు కళ్యాణ మండపం నుండి జగన్ కాలనీకి 80 లక్షలతో రోడ్డు వేయడం జరుగుతుందని తెలియజేశారు. జగ్గంపేట మండలం గొల్లలగుంట లో 35 లక్షల తోనూ పనులు ప్రారంభిస్తున్నామని జగ్గంపేట పంచాయతీకి డ్రైన్లు, సిమెంట్ రోడ్లు పూర్తి చేయడానికి 12 కోట్ల రూపాయలు కావాలని ఎస్టిమేట్స్ పంపించడం జరిగిందని కానీ డ్రైన్లు కు ఇంకా సాంక్షన్లు ఇవ్వడం లేదని పిడి వెంకటలక్ష్మి అన్నారు. కలెక్టర్ తొందరలోనే ఇస్తామన్నారు అని అన్నారు. జగ్గంపేట గ్రామానికి ప్రతి ఇంటికి సురక్షితమైన త్రాగునీరు, వాడుకోవడానికి నీళ్లు వేర్వేరుగా రెండు కులాల ద్వారా ఇవ్వడం జరుగుతుందని ప్రతి ఇంటికి 2 కులాయి కలెక్షన్లు అందిస్తానని ఎమ్మెల్యే అన్నారు. పనిచేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వాన్ని ప్రజల అవసరాలు తీర్చేందుకే ఈ పల్లె పండుగ వారోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి ఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, అత్తులూరి నాగబాబు, వేములకొండ జోగారావు, బచ్చుల సుధీర్, బస్వా చినబాబు, బుర్రి సత్తిబాబు, పిలా మహేష్, నాండ్ల చిరంజీవి, సూరంపాలెం బాలు, పంచాయతీరాజ్ డిఇ, జేఈ ఉమాశంకర్, నారాయణమూర్తి ఎంపీడీవో, ఎమ్మార్వో, ఏపీవో, సిడిపిఓ పూర్ణిమ అన్ని శాఖల అధికారులు అధిక సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పెరవలి ఎస్సైగా ఎం.వెంకటేశ్వరరావు



పెరవలి, మేజర్‌న్యూస్ : తూర్పుగోదావరి జిల్లా పెరవలి మండలం పెరవలి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్‌గా అక్టోబర్ 21వ తేదీ సోమవారం యం.వేంకటేశ్వర రావు పదవి బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై పెరవలి వచ్చిన ఎం వెంకటేశ్వరరావు ఇప్పటివరకు భీమవరంలో పని చేస్తూ బదిలీపై పెరవలి వచ్చారు.

## బ్రాందీషాపు ఏర్పాటుపై ఫిర్యాదు



అల్లవరం, మేజర్ న్యూస్ : అల్లవరం మండలం మామిడి తోట, పెద్ద గరువు, చిన్న గరువు మరియు గోపాలంక ప్రజలు బ్రాందీషాపు ఏర్పాటుపై ఎండివో మరియు ఎంఆర్‌వో లకు ఫిర్యాదు చేశారు. ఈ గ్రామాల ప్రజలందరూ ప్రతినిత్యం, వైద్యం కొరకు, స్కూల్ కళాశాలకు వెళ్లే విద్యార్థులు మరియు ఇతరత్రా పనులు నిమిత్తం ప్రతినిత్యం అల్లవరం సెంటర్‌కు వెళ్లాలని, ఆ మార్గంలో బ్రాందీ షాపు నడిచేదని, ఆ బ్రాందీ షాపుకు వచ్చి మద్యం సేవించే వారు రోడ్డుపైనే వారి యొక్క వాహనాలను అడ్డంగా నిలుపు చేసి గ్రామవాసుల రాకపోకలకు ఇబ్బంది కలిగిస్తూ, మద్య ం సేవించిన మత్తులో అనేక విధములుగా అవమానకరంగా మాట్లా డడం చేసేవారని, ముఖ్యంగా పైన తెలిపిన గ్రామ ప్రజల ఆడపిల్లలు కాలేజీకి మరియు స్కూల్‌కి ఆ మార్గం గుండా వెళ్ళడానికి భయపడుతున్నారని వివరించారు.

అత్యవసర పరిస్థితిలో వైద్యం కోసం వెళ్లేటప్పుడు ఆ మార్గం గుండా వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుందన్నారు. మళ్లీ అదే స్థానంలో బ్రాందీ షాపు ఏర్పాటు చేయుటకు సన్నాహాలు చేస్తున్నారని, ఆ ప్రాంతంలో బ్రాందీ షాపు ఏర్పటుకు నాలుగు గ్రామాల ప్రజలము పూర్తి వ్యతిరేకంగా ఉన్నాము.. కావున బ్రాందీ షాపు వేరే ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవలసిందిగా సూచనలు ఇవ్వాల్సిందిగా గ్రామ ప్రజలు విన్నపం చేసారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికకు 6 అర్జీలు



పెద్దాపురం, రూరల్ మేజర్‌న్యూస్ : సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్లు ఆర్డీఓ కె.శ్రీరమణి తెలిపారు. ఈ అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని ఆర్డీఓ సంబంధిత అధికారులను ఆర్డీఓ శ్రీరమణి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివైఇఓ ఎన్.వెంకటేశ్వరరావు, డిఎల్‌పిఓ కార్యాలయ ఇఓ మైథిలి, ఎ.ఎస్.డబ్ల్యూ.ఓ వాణి, ఐసిడిఎస్ సిడిపిఓ జి.ఉష, మున్సిపల్ సిబ్బంది దవులూరి రాజారావు, హౌసింగ్ ఏఇ రవిశంకర్, తూనికలు కొలతలు శాఖ ఇన్స్పెక్టర్ మోహన్, డివిజన్‌లోని వివిధ శాఖల డివిజన్ స్థాయి అధికారులు, డిటి భానుకుమార్, దయానందరాజు, నారాయణ, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలను ఇస్తున్న కన్విక్షన్ బేస్డ్ ట్రయల్ కేసుల మానిటరింగ్ వ్యవస్థ

**– గ్రేవ్ కేసుల ఫైల్‌పై కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిరంతర పర్యవేక్షణ**

**కాకినాడ,మేజర్‌న్యూస్:** గ్రేవ్‌కేసుల ఫైల్‌పై కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారు. ఈ క్రమంలో కన్విక్షన్ బేస్డ్ ట్రయల్ కేసుల మానిటరింగ్ వ్యవస్థ సత్ఫలితాలను ఇస్తోంది. ది.13.09.2015 రాత్రి ఎపి-31-టిబి-7704 సిమెంట్ యాష్ లారీపై విజయవాడ నందు 34 మందిని కత్తిపూడి వరకు ఎక్కించుకుని విశాఖపట్నం వైపు వెలుచుండగా గండేపల్లి గ్రామ శివారులో ప్రమాదవశాత్తు లారీ తిరగబడగా సిమెంట్ యాష్ లోడ్ మొత్తం సదరు ప్రయాణికులపై పడగా 16 మంది చనిపోయినారు మరియు 10 మందికి గాయాలు అయినవి. జరిగిన ఘటనపై 135/2015 యు/ఎస్ 304,337,338 ఐపిసిగా గండేపల్లి ఎస్.ఐ. బి.వి.రమణ కేసు నమోదు చేయడం జరిగింది. పెద్దాపురం డిఎస్పి ఎస్.రాజశేఖర్‌రావు ఈ కేసు దర్యాప్తు ను చేపట్టడం జరిగింది. సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, పెద్దాపురం జడ్జ్ డా. దీప దైవకృప ఈ కేసులో 76 మంది సాక్షులను విచారించి సోమవారం (21.10.2024) తీర్పును ఇచ్చారు. పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాగం కామేశ్వరరావు ప్రాసిక్యూషన్ తరపున బలమైన వాదనలు వినిపించారు. సాక్షుల విచారణ, వాద ప్రతివాదనలు విన్న అనంతరం ఈ కేసులో కొత్త పోలవరం, ఎస్.రాయవరం మండలం, విశాఖపట్నం జిల్లాకు చెందిన ముద్దాయి/డ్రైవరు ఎ1 జోగా శ్రీను (41) పై నేరం ఋజువైనందున ముద్దాయికి సెక్షన్ 304(××) ఐపిసి సెక్షన్ ప్రకారం 10 సంవత్సరాలు, 338 ఐపిసి ప్రకారం 1 ఏడాది, 337 ఐపిసి ప్రకారం 6 నెలలు మరియు వీూా 134(a)(b) r/w 187 ప్రకారం 6 నెలలు & 1000 ఫైన్ , 66(1) r/w 252 r/w192 (a) ప్రకారం 6 నెలలు & 1000/-ఫైన్ జైలుశిక్ష మరియు జరిమానాలు విధించారు. మరియు కొత్త పోలవరం, ఎస్.రాయవరం మండలం, విశాఖపట్నంకు చెందిన ఎ2 లారీ క్లీనర్ బొట్టా లోవరాజు పై ఎం.వి.యాక్ట్ రూల్స్ ప్రకారం 6 నెలలు జైలు శిక్ష మరియు 1,000/- ఫైన్ విధించడం జరిగినది. ఈ కేసు దర్యాప్తు చేసిన అప్పటి పెద్దాపురం డిఎస్పి ఎస్.రాజశేఖర్ రావుని, విచారణ సమయమందు కోర్టువారి ఎదుట సాక్షులను సకాలంలో ప్రవేశపెట్టి నేరస్థులకు శిక్ష పడడంలో శ్రమించిన ప్రస్తుత పెద్దాపురం సబ్ డివిజన్ అధికారి డి.శ్రీహరి రాజు, జగ్గంపేట సిఐ వై.ఆర్.కె., గండేపల్లి ఎస్సై యు.వి.శివ నాగ బాబుని, ప్రాసిక్యూషన్ తరపున పటిష్టమైన వాదనలను వినిపించిన పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాగం కామేశ్వరరావు మరియు సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టు, కోర్టు ఎఎస్సై-2287 బి.వి.నారాయణ, జెఎఫ్‌సిఎం కోర్టు కానిస్టేబుల్ పిసి-961 టి.నాగార్జున లను కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రత్యేకంగా అభినందించారు.